తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
03 సెప్టెంబర్ 2026

# తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్‌కు పూర్తి నివారణ సాధ్యం

## మహిళలు స్క్రీనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా!




**మహబూబ్‌నగర్ జిల్లా, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తే పూర్తిగా నయం చేయవచ్చని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు. మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. బాలానగర్ మండల కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని వారు ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతల్లో మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. చిన్న లక్షణాలను పట్టించుకోకపోతే వ్యాధి ముదిరి చికిత్స కష్టతరమవడంతో పాటు ఆర్థిక భారం పెరుగుతుందని తెలిపారు. తొలిదశలో గుర్తిస్తే తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించవచ్చన్నారు. జిల్లాలోని ప్రతి పీహెచ్‌సీ పరిధిలో విస్తృతంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించి, అనుమానిత కేసులకు తదుపరి పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని, 14 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ టీకాపై తల్లిదండ్రులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.
**కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ..** స్క్రీనింగ్‌లో అనుమానిత కేసులను ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయడంతో పాటు చికిత్స పూర్తయ్యే వరకు పర్యవేక్షించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి కేసును సున్నితంగా పరిగణించి, 10 రోజులకు ఒకసారి సమీక్ష



నిర్వహించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. కార్యక్రమానికి సహకరించిన ఎంపీ డీకే అరుణ, ఫ్యూయలింగ్ గ్రోత్, బసవతారకం సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.
డీఎంహెచ్‌వో డా. ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో 850 మంది ఆశా కార్యకర్తల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో అన్ని మండల కేంద్రాల్లో స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, బసవతారకం ఆస్పత్రి, ఫ్యూయలింగ్ గ్రోత్ ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా వేతలు తిరేనా

- యాప్‌ల పేరుతో మాయా మచ్ఛింద్రం
- వరుసాగా చెప్పుల లైన్లు



**శివ్వంపేట సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** రాష్ట్ర యాప్ ను ఇటీవల దానిని తొలగించి, కొత్తగా కేంద్ర ప్రభుత్వ యాప్‌ను తీసుకువచ్చారు, ఇలా యాప్ ల పేరుతో రైతులను మాయ మచ్చింద్రం చేస్తూ, చివరికి అన్నదాతలకు యూరియా అందక లబో దిబోమంటున్నారు. వేలాది రూపాయలు అప్పులు తీసుకువచ్చి పంటలు సాగుచేస్తే, యూరియా కోసం మండల కేంద్రమైన శివంపేటకు వచ్చిన రైతులకు తీవ్ర నిరాశ ఎదురవుతోంది. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి పెద్ద సంఖ్యలో వచ్చిన రైతులు నానా అగచాట్లు పడ్డారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ప్రతిరోజు యూరియా కోసం మండల కేంద్రానికి వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి చూసిన ఒక్క యూరియా బస్తా దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చేతిలో సెల్ఫోన్ పట్టుకొని గంటలు గంటలు నిరీక్షించిన ఒకటే నిమిషంలో బుక్ అయింది, లోడ్ అయిపోయింది, రేపు రాపో అంటున్నారని రైతులు వారి యొక్క గోడువెల్లబోసుకున్నారు. ప్రాథమిక వ్యవసాయ సొసైటీ వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్ లో నిలుచున్నారు. మరికొందరు రైతులు వారి చెప్పులను వరుసా క్రమంలో క్యూలైన్ గా ఏర్పాటు చేశారు. మొన్నటి వరకు ఉన్న యాప్ పే బాగుండే అంటే, మోడీ యాప్, రేవంత్ యాప్లు మాకొద్దని, వచ్చిన యూరియాను వచ్చినట్లుగానే రైతులకు అందజేస్తే సరిపోతుందని మరికొందరు రైతులు అభిప్రాయపడ్డారు.

# బాల్య వివాహాలపై ఉక్కుపాదం

- నిర్మూలనకు సమన్వయంతో పనిచేయండి
- బాల్య వివాహాలపై కలెక్టర్ సీరియస్
- బాల్య వివాహం సమాచారం వస్తే చాలు - స్పాట్ కు వెళ్లాల్సిందే
- కలెక్టర్ ఖుష్బూ గుప్తా




మిగతా 12లో..

**మహబూబ్‌నగర్, బ్యూరో సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.
బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా బాలల సంక్షేమం, రక్షణ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాల కార్మికులు, బిక్షాటనకు గురవుతున్న పిల్లల సమస్యలపై అధికారులతో సమీక్షించారు. బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన ప్రతి కేసును సీరియస్‌గా పరిగణించి, బాలల భద్రత, విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.
**హెల్ప్‌లైన్ సమాచారంపై వెంటనే స్పందించాలి...**
బాల్య వివాహానికి సంబంధించి హెల్ప్‌లైన్ ద్వారా సమాచారం అందిన వెంటనే సంబంధిత

# వెయ్యి రోజులైనా అమలుకాని కాంగ్రెస్ హామీలు

- ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలకు మోసం: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దగా పాలనకు నిరసనగా బుధవారం జడ్చర్ల పట్టణంలోని సిగ్నల్‌గడ్డ ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడిచినా వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు.
కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తోందని ఆరోపించారు. పాలనను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా వాటాల పంచాయితీల కోసం బజారుకెక్కుతున్నారని ఎద్దేవా చేశారు. సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా మరుగునపడ్డాయని, ప్రభుత్వ విధానాలతో మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

మిగతా 12లో..

## ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రేకులపల్లి సంతోష్ రెడ్డి విమర్శ
- వెంకటాపూర్ గ్రామంలో 'బాకీ కార్డులు' పంపిణీ



**నంగునూరు, ఆగస్టు 8 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని నంగునూరు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రేకులపల్లి సంతోష్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 'బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# మహిళా పారిశ్రామికవేత్తలకు 'ర్యాంప్' చక్కటి అవకాశం

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించి ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. మహిళా పారిశ్రామికవేత్తలు వ్యాపారాలను విస్తరించుకునేందుకు 'ర్యాంప్-ఉమెన్ యాక్సిలేంషన్ ప్రోగ్రాం' చక్కటి అవకాశమని తెలిపారు.
వనపర్తి కలెక్టరేట్‌లో తెలంగాణ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ ఆధ్వర్యంలో వి-హబ్ సౌజన్యంతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ శిక్షణ, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ సహకారాన్ని వినియోగించుకుని ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించుకోవాలని సూచించారు.
వి-హబ్ సీనియర్ డైరెక్టర్ జాహీద్ అక్తర్ షేక్, డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు, కేంద్ర ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ సహకారంతో ర్యాంప్ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆధ్వర్యంలోని సూక్ష్మ, చిన్నతరహా వ్యాపారాలను వేగంగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యమన్నారు. ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ, మెంటరింగ్, రుణ అనుసంధానం, వ్యాపార నిర్వహణ, నాణ్యత, బ్రాండింగ్, మార్కెటింగ్‌లో సహకారం అందిస్తామని వివరించారు. జౌళి, ఆహార శుద్ధి, తయారీ, చేతి వృత్తులు, హస్తకళల రంగాలకు ప్రోత్సాహం కల్పిస్తామన్నారు.




సదస్సులో మహిళా పారిశ్రామికవేత్తల ఉత్పత్తులను అధికారులు పరిశీలించారు. ఆసక్తి ఉన్న మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ రామ మహేశ్వర్, ఆర్‌సెటి డైరెక్టర్ అనిల్, అధికారులు, వి-హబ్ ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

- మెదక్ మండలంలో స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మెదక్ టౌన్ సెప్టెంబర్ సెప్టెంబర్ 02, (జనంసాక్షి):** పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. బుధవారం మెదక్ మండలంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వివిధ అనారోగ్య, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ద్వారా నిత్యావసర సరుకులు అందించడంతో పాటు, ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అర్హులైన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నేరుగా చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.
స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన



సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీల అమలుపై బీఆర్ఎస్ సమరభేరి..

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆగ్రహం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లో ఆందోళన చేపట్టారు. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు తీరుపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.



రైతులకు ఇచ్చిన హామీలు, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళలకు ప్రకటించిన పథకాలు, పేదలకు సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైతే ఆందోళనలను మరింత ఉధృతం



చేస్తామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు జవాబుదారీగా పాలన అందించాలని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌లో నిర్వహించిన ఈ ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు తీరుపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం



**సంగారెడ్డి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని డీసీసీ జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ, సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పేదల కోసం కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేస్తున్నామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపట్టామని తెలిపారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూలకంటి ఆంజనేయులు, జార్జ్, కూన సంతోష్, కిరణ్ పాల్గొన్నారు.

## గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి

- ఎంపీడీవో క్రాంతి కుమార్...



**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని పెద్ద శంకరంపేట ఎంపీడీవో క్రాంతికుమార్ పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఉపాధి హామీ పనులు.. గ్రామ సభల నిర్వహణ చేయుట పింఛన్లు హెచ్ సివిల్ సర్వే, పదవి కూలీల పెరుగుదల ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాలలో పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయడంతో పాటు నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్ హుస్సేన్ ఏపీవో సంతోష్ కుమార్ ఈసీ నవాజుద్దీన్. పంచాయతీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాడి కేసులో ముగ్గురు రిమాండ్

**మల్దకల్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఉలిగేపల్లి గ్రామంలో ఈనెల26నాడు రాత్రి 8 గంటల సమయంలో ఉలిగేపల్లి గ్రామానికి చెందిన నేరస్తులు అయిన కురువ తిరుమలేశ, కురువ నరసింహులు,కురువ జయన్న ముగ్గురు కలిసి భూమి విషయంలో గొడవలు మనుషులు పెట్టుకొని కురువ నరసింహులును ఉలిగేపల్లి గ్రామంలో కట్టెలతో చేతులతో నరసింహులు రక్త గాయాలు అయినాయి. ఈ విషయంలో గత నెల 27న కేసు నమోదు చేసి బుధవారం పై ముగురు వ్యక్తులను రిమాండ్ చేసి జైలుకు పంపినట్లు పోలీసులు తెలిపారు.

## అనుమతి లేకుండా సభలు.. ర్యాలీలు చేస్తే కఠినమైన చర్యలు

**మహమ్మదాబాద్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్-30 అమల్లోకి వచ్చింది. సెప్టెంబరు 1 నుంచి 30,వరకు ముందస్తు పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసనలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని, ఎస్పీ డి.జానకి,ఐపీఎస్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం,వదంతులు,మత విద్వేషాలు,సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే పోస్టులు, వీడియోలపై నిఘా ఉంటుందని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## కాంగ్రెస్ 1000 రోజుల వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరభేరి



**మక్తల్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మక్తల్‌లో బాకీ కార్డులు, 420 హామీల ఫ్లెక్సీలతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్లజానమ్మ దేవాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రుణమాఫీ, రైతుబంధు, ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైందని రామ్మోహన్‌రెడ్డి విమర్శించారు. హామీలను వెంటనే అమలు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సెంటర్‌లో బీపీ మిషన్ కరువు

- అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు
- సొంత డబ్బులతో పరికరం అందజేసిన మాజీ ఎంపీటీసీ ఎర్రగళ్ల పోషప్ప
- ముశ్రీఫా హెల్త్ సబ్ సెంటర్‌లో రోగుల ఇబ్బందులకు తాత్కాలిక పరిష్కారం



**గుండుమాల్ సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** గుండుమాల్ మండలంలోని ముశ్రీఫా గ్రామ హెల్త్ సబ్ సెంటర్‌లో బీపీ పరీక్షించే పరికరం లేక రోగులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతకాలంగా బీపీ మిషన్ అందుబాటులో లేకపోవడంతో సబ్ సెంటర్‌కు వచ్చే రోగులకు రక్తపోటు పరీక్షలు నిర్వహించడం కష్టంగా మారింది. ఈ సమస్యను వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని తెలిపారు. దీంతో రోగులకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. సబ్ సెంటర్‌లో నెలకొన్న పరిస్థితిని తెలుసుకున్న ముశ్రీఫా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ ఎర్రగళ్ల పోషప్ప స్పందించారు. రోగులు, వైద్య సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తన సొంత ఖర్చుతో నూతన బీపీ మిషన్‌ను కొనుగోలు చేసి బుధవారం హెల్త్ సబ్ సెంటర్ సిబ్బందికి అందజేశారు.
బీపీ మిషన్ అందుబాటులోకి రావడంతో సబ్ సెంటర్‌కు వచ్చే రోగులకు రక్తపోటు పరీక్షలు నిర్వహించేందుకు సౌకర్యం కలిగిందని వైద్య సిబ్బంది తెలిపారు.
ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించే హెల్త్ సబ్ సెంటర్‌లో బీపీ పరీక్షించే పరికరం కూడా లేకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేయకుండా అన్ని ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో అవసరమైన వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ నర్సమ్మ, ఏఎన్ఎం అనసూయ రెడ్డి, ఆశా వర్కర్లు వై. లక్ష్మి, కె. లక్ష్మి, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన చదువుకు ఓపెన్ స్కూల్ ఓ వరం

• ఓపెన్ స్కూల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ రాజీవ్




**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** మధ్యలో ఆగిపోయిన చదువును కొనసాగించేందుకు ఓపెన్ స్కూల్ ఒక వరం లాంటిదని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ రాజీవ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఓపెన్ స్కూల్, ఉల్లాస్ వయోజన విద్యా కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు ఉన్న అర్హతలు, అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలను వివరించారు. ఈ నెల 15వ తేదీ వరకు ప్రవేశాలకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ జ్యోతి, డీడీఏఈ కె. వెంకట్‌రెడ్డి, ఏఎల్ డీఆర్‌డీఓ సూర్యారావు, డీడీ మెప్మా, ఎడ్యుకేట్ గర్ల్ ప్రతినిధి ప్రణవ్, కళాకారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

• సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నిజాంపేట్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**నిజాంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ సర్పంచులు, వివిధ శాఖల అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**విద్యపై ప్రత్యేక దృష్టి...**

తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి మూడో శనివారం పాఠశాలలను స్వయంగా సందర్శించి విద్యార్థుల అభ్యసన పరిస్థితులు, పాఠశాలల్లోని సమస్యలను పరిశీలించాలని ఎంఈఓ రాములుకు సూచించారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పటేల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీడీవో సంగ్రామ్, విద్యుత్ శాఖ ఏఈ శృతి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించుకోవాలి

## సెప్టెంబర్ 16లోగా క్లెయిమ్స్, అభ్యంతరాలు దాఖలు చేయాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా 2026 ఆగస్టు 17న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు జాబితాలో తమ పేరు, వయస్సు, చిరునామా తదితర వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

తప్పులు, మార్పులు లేదా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 16లోగా సంబం ధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్వో) వద్ద క్లెయిమ్స్, అభ్యంత రాలు దాఖలు చేయాలని కోరారు.

ఎస్ఐఆర్‌లో స్వీకరించిన క్లెయిమ్స్, అభ్యంతరాల జాబితాలను ప్రజల సమాచారార్థం అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

ఈ జాబితాలను ఈఆర్వోలు వారానికి ఒకసారి గుర్తిం పు పొందిన రాజకీయ పార్టీలకు అందజేస్తారని పేర్కొన్నారు.



క్లెయిమ్ పై ఈఆర్వో నిర్ణయంతో సంతృప్తి చెందని వారు జిల్లా మేజిస్ట్రేట్‌కు మొదటి అప్పీల్, అక్కడి నిర్ణయంపై అసంతృప్తి ఉంటే చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)కు రెండో అప్పీల్ చేసుకోవచ్చన్నారు.

ఎస్ఐఆర్‌పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ప్రక్రియలో భాగస్వామి కావాలని కలెక్టర్ కోరారు.

# వ్యక్తిగత విచారణ ముమ్మరం చేయండి: కలెక్టర్ ప్రతిమా సింగ్

**శివ్వంపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ హియరింగ్ (వ్యక్తిగత విచారణ) ను ముమ్మరంగా చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో ఎస్ఐఆర్ హియరింగ్ కేసులను నర్సాపూర్ ఆర్డిఓ, రామకృష్ణ, స్థానిక తహసీల్దార్ కమలాద్రిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామాన్ని మేము సందర్శించి సర్ కు సంబంధించి, ఓటరు జాబితాలో గుర్తించబడిన తప్పుల సవరణకు జారిచేసినటువంటి నోటిసుల విచారణ ప్రక్రియను బూత్ లెవెల్ ఆఫీసర్ యాప్ నందు నమోదు చేయడం జరిగిందనీ ఆమె గుర్తు చేశారు. అలాగే ఏఈఆర్వో లాగిన్ కు పంపే విధానం అలాగే ఏఈఆర్వో లాగిన్ నందు



ధృవీకరణ ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన ప్రతి ఓటు నమోదు చేయాలనీ, అనర్హత కలిగిన ఓటును తొలగించాలని, సర్ ప్రక్రియను ఖచ్చితత్వంతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామానికి సంబంధించి 187 (ఏనామలీస్) పేరు, వయస్సు పొరపాట్లు, అలాగే 2002 సంవత్సరానికి సంబంధించి ఓటరు, వారి పూర్వికుల పేరుతో జతచేయలేకపోవడం వంటివీ మొత్తం 227 తప్పులను గుర్తించడం జరిగిందని ప్రతిమా సింగ్ చెప్పారు. ఇప్పటివరకు 78 మంది వారికి సంబందించిన డాక్యుమెంట్లు సమర్పించగా ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శివప్రసాద్, ఆర్ఐ నిరంజన్, సంబంధిత రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# వైభవంగా జమ్ములమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవాలు

**గద్వాల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** స్థానిక ప్రసిద్ధ జమదగ్ని సమేత జమ్ములమ్మ అమ్మవారి 6వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఈ నెల సెప్టెంబరు 7 నుండి 9వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి పురంధర్ కుమార్ ఉత్సవాల పూర్తి షెడ్యూల్‌ను ప్రకటించారు.మూడు రోజుల ఉత్సవాలు సెప్టెంబరు 7 ఉదయం ధ్వజారోహణం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. అనంతరం సాయంత్రం ఎదుర్కోళ్లు వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.సెప్టెంబరు 8 ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అమ్మవారి కళ్యాణోత్సవం మధ్యాహ్నం 12:15 గంటలకు అత్యంత వైభవంగా జరగనుంది.సెప్టెంబరు 9ధ్వజావరోహణం మరియు ఇతర ప్రత్యేక ముగింపు పూజా కార్యక్రమాలతో ఈ మహోత్సవాలు ముగుస్తాయి.

పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జమ్ములమ్మ, పరశురామ స్వామి కళ్యాణ మహోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్లను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ సమగ్ర అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈవో పురంధర్ కుమార్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దళిత మహిళా సర్పంచ్‌పై చిన్నచూపెందుకు?

**కోహిర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కోహిర్ మండలంలోని మద్రి గ్రామ సర్పంచ్ వసంత అనిల్ తనను కొందరు కావాలనే అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ఉప సర్పంచ్ సహకరించడం లేదని ఆరోపించారు. గత ఎనిమిది నెలలుగా స్థానిక నిధుల వ్యయం, అభివృద్ధి పనులు, ప్రభుత్వ నిధుల ప్రతిపాదనలు, నోట్‌ఫైళ్లపై ఉప సర్పంచ్ సంతకాలు చేయకపోవడంతో వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పనులు నిలిచిపోయాయని తెలిపారు.

మంగళవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తుల సమక్షంలో సమస్యలపై చర్చించారు. సర్పంచ్‌కు గ్రామస్తులు, వార్డు సభ్యులు సహకరిస్తున్నప్పటికీ ఉప సర్పంచ్ వైఖరి వల్ల అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని పలువురు పేర్కొన్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన



దళిత మహిళా ప్రజాప్రతినిధిని స్వేచ్ఛగా పనిచేయకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. ఉప సర్పంచ్ వైఖరి మారకపోతే చట్టపరమైన ప్రక్రియ ద్వారా అవిశ్వాస తీర్మానం అంశాన్ని పరిశీలించాలని గ్రామసభలో తీర్మానించినట్లు వెల్లడించారు.

ఇదిలా ఉండగా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ తన పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పాత బిల్లులు, నిధులు పంచాయతీ నుంచి చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని సర్పంచ్ ఆరోపిం



చారు. తనపై దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ వ్యవహారంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి, కమిషనర్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని వసంత అనిల్ తెలిపారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి అభివృద్ధి పనులు పునః ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే సర్పంచ్ ఆరోపణలపై ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ వివరణ ఇవ్వాల్సి ఉంది.

## శ్రీరంగాపూర్ రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో ఆర్‌పిఎల్ శిక్షణ



**శ్రీరంగాపూర్, ఆగస్టు 31 (జనంసాక్షి):**

వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ రైతు వేదికలో ఆర్ పి ఎల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రైతులకు నానో యూరియా, నానో డి ఎ పి వినియోగం, ప్రయోజనాలు, వరి పంటలో సన్న రకాల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, టి ఆర్ వి కె వనపర్తి సమన్వయకర్త డా.ఎన్. నవత, మండల వ్యవసాయ అధికారి హైమావతి, వ్యవసాయ విస్తరణ అధికారులు శివ, సాయి రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ పరితోష్ పంకజ్



**సదాశివపేట, సెప్టెంబర్ (జనంసాక్షి):** సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ అన్నారు. బుధవారం సదాశివపేటలోని హర్ష ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, యువతకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేవైసీ మోసాలు, డీప్‌ఫేక్, డిజిటల్ అరెస్ట్, ఫేక్ ప్రొఫైల్స్, పెట్టుబడి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ, బ్యాంకు వివరాలను ఇతరులకు వెల్లడించవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకూడదని తెలిపారు. పోలీసుల పేరుతో డబ్బులు అడిగినా నమ్మవద్దన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేష్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు కేసు నమోదు



**కోహెడ, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** మండలంలో అక్రమ ఇసుక రవాణాపై కోహెడ పోలీస్ దాడులునిర్వహించి ఒక మహీంద్రా ట్రాక్టర్ సీజ్ చేసినట్లు ఎస్సై పుల్లా అభిలాష్ ఒక ప్రకటనలో తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండారెడ్డిపల్లి గ్రామంలో అక్రమ ఇసుక రవాణాపై చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు . పోలీసులు తెలిపిన తెలిపిన ఘటన పూర్తి వివరాల ప్రకారం సెప్టెంబర్ 02 వ తేదిన తంగళ్ళపల్లి గ్రామ మోయ తుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు గుండారెడ్డిపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా మహీంద్రా ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ విచారణలో నిందితుడు తరలిస్తున్న ఇసుకకు సంబంధించిన ఎటువంటి అధికారిక అనుమతులు అతని వద్ద లేవని పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాహనము, వ్యక్తి వివరాలు మహీంద్రా కంపనికి మహీంద్రా యువ చెందిన ట్రాక్టర్ నెం టి జి -36-టి -3639, ట్రాలీ టి ఎస్ 36-8201 మౌటశీ ప్రశాంత్ తండ్రి. పోచయ్య , వయస్సు 20 సం., కులం ముదిరాజ్ , వృత్తి. డ్రైవరు, మండలంలోని తంగళ్ల పల్లి గ్రామస్తుడిగా పోలీస్ లు తెలిపారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ వాహనం కోహెడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితుని పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే జైలు శిక్ష కూడా తప్పదని ఈ సందర్భంగా ఎస్ ఐ పి అభిలాష్ హెచ్చరించారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు అభినందనీయం

- **వెల్దుర్తి ఎక్స్ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్**



**వెల్దుర్తి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన వ్యక్తి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఆయన 17వ వర్ధంతి వేడుకలు బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వెల్దుర్తిలో ఘనంగా నిర్వహించారు స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడుతూ పలువురు పార్టీ కార్యకర్తలు భావోద్వేగారికి గురయ్యారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు బ్రెడ్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కిష్టా గౌడ్ షేక గౌడ్ బంజరవి ఆయా గ్రామాల సర్పంచులతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు షాక్.. బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు




**కోహిర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి విధానాలు, పార్టీ నాయకత్వంపై విశ్వాసంతో తాము గులాబీ గూటికి చేరుతున్నట్లు వారు తెలిపారు. దీంతో గ్రామంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో 3వ వార్డు సభ్యురాలు నక్క భాగ్యమ్మ, మాజీ వార్డు సభ్యుడు జంగం శేఖర్, నక్క సందాస్, కాంగ్రెస్ నాయకుడు ఎండీ తాహెర్, నక్క నితీష్, గుల్లా ఈశ్వర్ ఉన్నారు. వీరికి జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు.

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా..**

పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి కోసం సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

# వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్త్యాల గ్రామానికి బారికేడ్ల అందజేత




**చేర్యాల, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** మండలంలోని ముస్త్యాల గ్రామంలో రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా వాస్విక్ ఫౌండేషన్ నిత్యం కృషిచేస్తుంది. ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిల సహకారంతో చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఫౌండేషన్ ప్రతినిధులు ఆముదాల భూపాల్ రెడ్డి, నూకల నర్సింహ రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్ బారికేడ్లను ముస్త్యాల గ్రామ సర్పంచ్ మిల్లాపురం రజిత వరేష్ కు అందజేశారు. జనగామ- సిద్దిపేట వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించడానికి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి బారికేడ్లు అవసరమని సర్పంచ్ కోరారు. దీనికి తక్షణమే స్పందించిన వాస్విక్ ఫౌండేషన్ నిర్వాహకులు, తమ సొంత ఖర్చులతో బారికేడ్లను సిద్ధం చేయించి పోలీసు శాఖకు అప్పగించారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం




**చేర్యాల, సెప్టెంబర్ 02(జనంసాక్షి) :** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చేర్యాల పట్టణంతో పాటు పలు గ్రామాలలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై "కాంగ్రెస్ బాకీ కార్డు" పేరున ముద్రించిన పత్రాలను ప్రతి ఇంటికీ తిరిగి పంపిణీ చేశారు. ప్రజల సమస్యలు, హామీల అమలు కోసం ప్రజల తరఫున నిరంతరం పోరాటం కొనసాగుతుందని నాయకులు అన్నారు.

# కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ 'బాకీ కార్డులు'



**కొండపాక, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కొండపాకలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎన్నికల హామీలపై 'బాకీ కార్డుల' పంపిణీ చేపట్టారు. ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని నాయకులు అనంతుల ప్రశాంత్, నూనె కుమార్ యాదవ్, రాగుల దుర్గయ్య విమర్శించారు. రైతుభరోసా, వరి బోనస్, మహిళలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4 వేల పింఛన్, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ హామీలు అమలు కాలేదన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా, స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు కూలీలు, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం వంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లో తులం బంగారం హామీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం



**బెజ్జంకి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో సర్పంచ్ బిగుల్లా మోహన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో బుధవారం హర్ ఘర్ జల్ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా హర్‌ఘర్ జల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మోహన్ తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనిత మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు అందేలా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ వినిత్,వార్డు సభ్యులు బుర్ర పద్మ,కొరుకొప్పుల పర్వతి,రంజిత్,గ్రామస్థులు పాల్గొన్నారు.

# రోడ్డు కోసం పాదయాత్ర.. వెల్దుర్తి-పిల్లికొట్టాల డబుల్ రోడ్డుకు డిమాండ్



**మెదక్ టౌన్ సెప్టెంబర్ 02, (జనంసాక్షి):** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణుల పాదయాత్ర మెదక్ వెల్దుర్తి-పిల్లికొట్టాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ పాదయాత్ర నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెల్దుర్తి నుంచి మెదక్ కలెక్టరేట్ వరకు పాదయాత్రగా తరలివెళ్లారు.

వెల్దుర్తి-పిల్లికొట్టాల మధ్య రహదారి అధ్వానంగా మారడంతో ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. నిత్యం రాకపోకలు సాగించే ఈ మార్గంలో రోడ్డు సౌకర్యం సరిగా లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరైనప్పటికీ, ప్రభుత్వం మారిన అనంతరం ఆ నిధులు రద్దు కావడంతో పనులు నిలిచిపోయాయని నాయకులు ఆరోపించారు.

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వెల్దుర్తి-పిల్లికొట్టాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని వారు కోరారు. అనంతరం రహదారి సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

# పంచాయతీ అభివృద్ధి పనులపై సమీక్ష

- **పంచాయతీ అభివృద్ధి పనులపై సమీక్ష**
- **జలసిరి, జీపీ-ఎస్‌పీపీ పనుల పురోగతిపై ఎంపీడీవో ఆరా**

**పెద్ద శంకరంపేట, సెప్టెంబరు 2, (జనంసాక్షి):** మండలంలోని గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులు సమీక్ష నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో గ్రామాల వారీగా పనుల పరిస్థితిని సమీక్షించారు.

జీపీ-ఎస్‌పీపీ, జలసిరి పనుల పురోగతి, గ్రామసభల నిర్వహణ, చేయూత పింఛన్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల సర్వే, ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెంపు తదితర అంశాలపై అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు.



**పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి...**

ఇప్పటికే ప్రారంభమైన పనుల్లో జాప్యం లేకుండా వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా సాధించాలని సిబ్బందికి సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన

- సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 పూర్తి సమాచారం అందించాలి
- ఎస్సై తోట తిరుపతి



**బెజ్జంకి,సెప్టెంబర్ 2,(జనంసాక్షి):** సైబర్ జాగృతి దివస్‌ను పురస్కరించుకుని బెజ్జంకి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులు,అధ్యాపక బృందానికి సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తోట తిరుపతి సైబర్ నేరాలు,1930 హెల్ప్‌లైన్,ఫ్రాడ్ ఇన్వెస్ట్‌మెంట్, కేవైసీ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, డీప్‌ఫేక్ మోసాలు, ఆన్‌లైన్ గేమ్స్,బెట్టింగ్ యాప్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ బృందం హెడ్ కానిస్టేబుల్ కిరణ్, నాంపల్లి శ్రీనివాస్, కానిస్టేబుళ్లు రవి, వాసిం తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో ఇసుక మాఫియాపై ఫారెస్ట్ అధికారుల కొరడా-ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గణేష్

**మెదక్ టౌన్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** మల్కాపూర్ తండా సమీప అటవీ భూముల్లో అక్రమ తవ్వకాలు.. జేసీబీ, టిప్పర్ స్వాధీనం అక్రమ ఇసుక దందాను ఉపేక్షించేది లేదు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గణేష్ మెదక్ పట్టణంలో సరిహద్దుల్లో అటవీ భూములను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై అటవీ శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. మల్కాపూర్ తండా సమీపంలోని అటవీ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (FRO) గణేష్ ఆధ్వర్యంలో అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. దాడుల్లో అటవీ భూమిని అక్రమంగా తవ్వుతున్న ఒక జేసీబీ, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఒక టిప్పర్‌ను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అటవీ భూముల్లో అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

**అక్రమ తవ్వకాలను ఉపేక్షించేది లేదు...**

ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గణేష్ మాట్లాడుతూ.. అటవీ భూములను ఆక్రమించడం, అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టడం, పర్యావరణానికి నష్టం కలిగించే చర్యలకు పాల్పడటం ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. "అటవీ సంపదను కాపాడటంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం. అటవీ భూముల్లో అక్రమ తవ్వకాలు, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఆయన హెచ్చరించారు.

**అనుమానాస్పద కదలికలపై సమాచారం ఇవ్వాలి...**

అటవీ సరిహద్దుల్లో అనుమానాస్పదంగా జేసీబీలు, టిప్పర్లు లేదా ఇతర వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం






అందించాలని ప్రజలను కోరారు. అటవీ సంపదను పరిరక్షించేందుకు నిరంతరం నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఈ దాడిలో ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి?

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సమరశంఖం
- సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా.. 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ
- సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో నిరసన ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ 420 హామీలతో కూడిన భారీ ఫ్లెక్సీని ప్రదర్శించారు. ధర్నా అనంతరం బీఆర్ఎస్ నాయకులు 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేశారు. బస్సులు, ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్న వారితో పాటు పాదచారులకు కార్డులు అందజేస్తూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తు చేశారు. హామీలు ఇచ్చి, ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చినా వాటిని అమలు చేయలేదని ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్నా ఇచ్చిన హామీల్లో చాలా వరకు అమలు కాలేదని విమర్శించారు. రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, పేదలు, కార్మికులకు న్యాయం జరగలేదని ఆరోపించారు.

రాహుల్ గాంధీ, సోనియా గాంధీ తెలంగాణలో వివిధ డిక్లరేషన్ల పేరుతో హామీలు






ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ రాజీ పడదని, హామీలు అమలు చేసే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో మరిన్ని నిరసనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చేర్యాలలో చోరీ కేసు నిందితుడు అరెస్ట్

- కోర్టులో ప్రవేశపెట్టిన పోలీసులు



**చేర్యాల, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** చేర్యాల పట్టణంలోని నేతాజీ కళాశాల వెనుక జరిగిన చోరీ కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. జులై 27న పట్టణంలోని నేతాజీ కళాశాల వెనుకాల రాచకొండ అరుణ, బొట్టు చెన్నయ్య వారి ఇళ్లలో దొంగతనం జరిగింది. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని బండ్లగూడకు చెందిన నిందితుడు సయ్యద్ హమీద్‌గా గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. నిందితుడిని చేర్యాల కోర్టులో ప్రవేశపెట్టినట్లు చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వ రెడ్డి తెలిపారు.

## విద్యార్థులు సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలి



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డీసీఆర్‌బీ డీఎస్పీ బాలాజీ నాయక్ సూచించారు. ఎస్పీ సునితారెడ్డి ఆదేశాల మేరకు పెద్దమందడి మండలం మోజర్ల ప్రభుత్వ హార్టికల్చర్ కళాశాలలో 'సైబర్ జాగ్రత్త దివాస్' నిర్వహించారు. సైబర్ క్రైమ్ ఎస్సై రవిప్రకాష్‌తో కలిసి విద్యార్థులకు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.

వినాయక చవితిని పురస్కరించుకుని 'వినాయకుడు మనకు నేర్పే సైబర్ జాగ్రత్తలు' పోస్టర్‌ను ఆవిష్కరించారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు, కార్డు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఉద్యోగాలు, బహుమతులు, పెట్టుబడుల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మవద్దన్నారు. సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తుల గుర్తింపును నిర్ధారించుకోవాలని, బలమైన పాస్‌వర్డ్‌లు, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వినియోగించాలని తెలిపారు.

సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కు ఫోన్ చేసి లేదా cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని కుటుంబ సభ్యులు, స్నేహితులను కూడా అప్రమత్తం చేయాలని డీఎస్పీ కోరారు.

కార్యక్రమంలో ఎస్సైలు జలంధర్‌రెడ్డి, అంజద్, ప్రిన్సిపాల్ డా.వీణ జ్యోషి, అధ్యాపకులు, సైబర్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో సంక్షేమానికి ప్రాధాన్యం

- మండల సర్వసభ్య సమావేశం ఏఎంసీ చైర్మన్



**మునిపల్లి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):**

తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం 1000 రోజుల ప్రగతి ప్రస్థానంలో రైతులు, మహిళలు, యువత, పేదలు, విద్యార్థుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మునిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ రామాచారి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఓ గంగారావు, సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజాపాలన ఏర్పడినప్పటి నుంచి మునిపల్లి మండలానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.205 కోట్లు, ఆర్‌అండ్‌బీ ద్వారా రూ.138 కోట్లు మంజూరై అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో మరో రూ.3 కోట్ల పనులు చేపట్టినట్లు చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజాపాలనలో అమలు చేస్తున్నట్లు వివరించారు. మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధు లు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## తల్లి, కూతురిపై హత్యాయత్నం.. నిందితుడి అరెస్ట్



**జహీరాబాద్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** జహీరాబాద్ పట్టణంలో తల్లి, కూతురిపై హత్యాయత్నానికి పాల్పడిన కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ ఎస్ఐ లవకుమార్ తెలిపారు. బుధవారం సాయంత్రం పట్టణం పోలీస్ స్టేషన్లో ఎస్ఐ లవ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు జహీరాబాద్ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్‌ను సెప్టెంబరు 2న అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ లవకుమార్ తెలిపారు.

## ప్రతిపక్ష గొంతును అణచితే ఊరుకునేది లేదు



**జహీరాబాద్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రామచందర్‌రావు అరెస్టును బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్ ఖండించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం, నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై దాడులు చేయడం, రాష్ట్ర అధ్యక్షుడిని హౌస్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. ప్రతిపక్ష నాయకులను అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ విభేదాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించుకోవాలని సూచించారు. బీజేపీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతుందని, అరెస్టులు, దాడులతో నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరని స్పష్టం చేశారు. "ప్రారంభం మీరు చేశారు.. ముగింపు మేము చేస్తాం.. ఖబడ్దార్ కాంగ్రెస్" అంటూ హెచ్చరించారు.

# వైద్య కళాశాల, జిజిహెచ్‌కు మౌలిక వసతుల బలోపేతం

- ఆసుపత్రుల్లో అలసత్వానికి చోటు లేదు
- సింగూర్ పనులకు స్పీడ్ పెంచండి
- వైద్యం నుంచి సాగునీటి దాకా.. మంత్రి సమీక్ష

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 2(జనంసాక్షి):** వైద్య కళాశాల, జిజిహెచ్‌కు మౌలిక వసతుల బలోపేతా నికి అధికారులు కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశిం చారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి నిర్వహించిన సమీక్షలో మెడికల్ కళాశాల, జీజీహెచ్, నర్సింగ్ కళాశాలల మౌలిక వసతులు, పరికరాలు, నిర్వహణ, పెండింగ్ పనులపై చర్చిం చారు. విద్యార్థులకు మెరుగైన హాస్టల్, విద్యా వస తులు కల్పించాలని, జీజీహెచ్‌లో వైద్య పరికరాలు, పారిశుద్ధ్యం, రోగుల సంరక్షణ, భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సంగారెడ్డి నర్సింగ్ కళాశాల, హాస్టల్, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఈ నెల 17న ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రారంభా నికి సిద్ధంగా ఉన్న పీహెచ్‌సీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని తెలిపారు. సింగూర్ కాలువల లైనింగ్, కట్ట మరమ్మతులను వేగవంతం చేసి, నీటిపారుదల శాఖ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో అభి వృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించాసమీక్షలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, జీజీహెచ్ సూపరింటెం డెంట్ మురళీకృష్ణ, మెడికల్, నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల అధి కారులు, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.





## రామోజీపల్లిలో తాసిల్దార్ ఆకస్మిక తనిఖీ...

**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామంలో పేట తాసిల్దార్ నారాయణ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామోజీ పల్లి పంచాయతీ కార్యాలయంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియను. బిఎల్ఓలా పనితీరును పరిశీలించారు. గ్రామంలో జరుగు తున్న అభివృద్ధి పనులు పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయశీల అనంత రావు.. తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలు
# అమలు చేసే వరకు ఉద్యమం



**తూప్రాన్, సెప్టెంబర్ 3(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఆరు గ్యారెంటీలను వంద రోజులలో అమలు చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిందని పోరాటం ఆపమని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేసే వరకు ఉద్యమిస్తామని మండల బి ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు బాబుల్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ లు తెలిపారు, 420 అబద్ధపు హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు అయిన సందర్భంగా తూప్రాన్ బస్టాండ్లో గల అంబే ద్కర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహంలకు ఆరు గ్యారెంటీగా కార్డును అందజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి, కాశిరెడ్డి, బొద్దు శ్రీనివాస్, కుమ్మరి రఘుపతి, సత్తార్ ,కొర బోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడలో ఏఐఎస్ఎఫ్ మండల మహాసభ



**కోహెడ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కోహెడ మండల కేంద్రంలో బుధవారం ఏఐఎస్ఎఫ్ మండల మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీపీఐ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ హాజరై, విద్యా ర్థుల సమస్యలపై పోరాటాలకు ఏఐఎస్ఎఫ్ ముందుండాలని పిలుపు నిచ్చారు. స్కాలర్‌షిప్‌లు అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రని, ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా రాసురి యుగంధర్, అధ్యక్షుడిగా జస్వంత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో వైఎస్సార్‌కు ఘన నివాళులు



**రామచంద్రపురం,సెప్టెంబర్ 2(జనంసాక్షి):** వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సంద ర్భంగా తెల్లాపూర్ డివిజన్–263లో స్థానిక కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్వ శ్యామ్‌రావు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ శ్రీనివాసరావు, కమిషన్ సభ్యుడు కే.లక్ష్మీనారాయణతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, సంక్షేమ పథ కాలు, రిజర్వేషన్లు, విద్య, అభివృద్ధి అంశాలపై సమీక్ష నిర్వహించారు.
అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, ఉపకార వేతనాలు, కులాంతర వివాహాల ఆర్థిక సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి తదితర అంశా లను సమీక్షించారు. అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి బాధితులకు పరిహారం అందేలా చూడాలని ఆదేశించారు.
ప్రతి నెల చివరి వారంలో మండలాల్లో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి, ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచిం చారు. ప్రతి మూడు నెలలకు జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులతో సానుకూలంగా వ్యవ హరిస్తూ, ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని తెలిపారు.



జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికులకు ఎన్‌బీఐ ఖాతాలు తెరిపించి బీమా సౌకర్యం కల్పించాలని సూచించారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ సేవలను చైర్మన్ అభినం దించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కామన్ మెనూ ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఎస్పీ శ్రీనివాసరావు కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తున్నామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు తగు రక్షణాత్మక చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ కే.హైమావతి అధికారులకు ఆదేశం

**సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 02(జనంసాక్షి):** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఆర్డర్స్ రోడ్డు భద్రత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఆగస్టు మాసం వరకు జిల్లా వ్యాప్తంగా 210 ప్రమాదాలు జరిగి 228 మంది వరకు మరణాలు సంభవించాయని అన్నారు. ప్రమాద బాధిత కుటుంబాలను చూస్తే చాలా బాధ కలుగుతుందని జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రాజీవ్ రహదారిపై వంటిమామిడి నుండి తోటపల్లి వరకు అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ వారు సూచించిన 28 ప్రధాన బ్లాక్ స్పాట్ లు అయినా వంటిమామిడి, ములుగు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గజ్వేల్, రిమ్మనగూడ, కుకునూరుపల్లి, కొడకండ్ల, కొమరవెల్లి ఎక్స్ రోడ్, చేర్యాల ఎక్స్ రోడ్, దుద్దేడ, రంగదాంపల్లి చౌరస్తా, రంగీలా దాబా, శనిగరం ఎక్స్ రోడ్, ధర్మారం ఎక్స్ రోడ్, అంబర్పేట్ భూంపల్లి, పందిళ్ళ తదితర ప్రాంతాలలో హెచ్ కె ఆర్ రోడ్ వేస్ వారితో కలిసి ప్రమాదాయ హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రాంతాల్లో బ్లింకర్స్, డం బుల్ స్టిక్స్, ఏర్పాటు చేయాలని, రోడ్డు పక్కన ఉండే ప్రమాదకరమైన బావుల వద్ద రక్షణ చర్యలు తీసు కోవాలని అన్నారు.
దుద్దెడలో రోడ్డు కిరువైపులా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. పోలీస్ శాఖ వారు రెగ్యులర్గా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. కలెక్టరేట్ ముందు ఉద్యోగుల కోసం కచ్చితంగా ఆర్టీసీ బస్సు లను నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, పోలీస్, వైద్యారోగ్య శాఖ, ఎక్సైజ్, నేషనల్ హైవే, హెచ్‌కేఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**రేవల్లి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయాన్ని పూల తో అందంగా అలంకరించారు. మహిళలు సంప్రదాయ వస్త్రాలు ధరించి, తలపై బోనం ఎత్తుకొని డప్పు వాయి ద్యాలు, పోతు రాజుల వేషధారణ, నృత్యాల మధ్య ఊరే గింపుగా ఆలయానికి చేరుకున్నారు. పోతురాజులు వేసిన విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగధర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరణ

**నిజాంపేట్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** నిజాంపేట్ మండలంలోని నాగధర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించడంతో గ్రామస్థులకు ఊరట లభించింది. బుధవారం ఉదయం 7 గంటలకు నారాయణఖేడ్ బస్ డిపో మేనేజర్ గ్రామానికి చేరుకుని స్థానిక ప్రజాప్రతినిధులతో సమస్యపై చర్చించారు.
గత కొంతకాలంగా ఆర్టీసీ బస్సు నాగధర్ గ్రామంలోని నల్లపోచమ్మ ఆలయం వద్దకే వచ్చి అక్కడి నుంచి తిరిగి వెళ్ళ డంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ జక్కరయ్య డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి గ్రామంలోకి బస్సు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. బస్సు రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా రోడ్డుపై ఆటోలు నిలిపివేయ రాదని సూచించారు. అలాగే రోడ్డుపై బర్లు, ట్రాక్టర్లు, గొర్లు కట్టివేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్థులను కోరారు. ప్రజలు సహకరిస్తే బస్సు సర్వీసును సజావుగా కొనసాగిస్తామని తెలిపారు. బుధవారం నుంచే ఆర్టీసీ బస్సు యథావిధిగా గ్రామం లోపలికి వస్తుందని హామీ ఇచ్చారు. బస్సు సర్వీసు పునరుద్ధరణపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి రాములు, ఉప సర్పంచ్ సవిత రాజు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యంలో.. సంక్షేమ ఫలాలు

• మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు



పాపన్నపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు అందుతున్నాయని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. బుధవారం పాపన్నపేట ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు,స్మార్ట్ రేషన్ కార్డులు,సన్న బియ్యం పేదలకు అందిస్తున్నామన్నారు. తహశీల్దార్ సతీష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,సర్పంచుల ఫోరమ్ మండలాధ్యక్షుడు వెంకటేశం,సర్పంచులు శ్రీధర్,శేఖర్,నాయకులు ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,గోవింద్ నాయక్,మల్లప్ప,సూఫీ తదితరులు ఉన్నారు.

## క్రీడా స్ఫూర్తితో హౌస్ ఫార్మేషన్ డే



నర్సాపూర్, సెప్టెంబరు 2 (జనంసాక్షి):
నర్సాపూర్ పట్టణంలోని PM SHRI ZPHS Boys ఉన్నత పాఠశాలలో బుధవారం హౌస్ ఫార్మేషన్ డే, ఇంట్రామ్యూరల్ స్పోర్ట్స్ కాంపిటీషన్స్ ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి రాజు,నర్సాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్ మండల విద్యాశాఖాధికారి తరసింగ్, 2వ వార్డు కౌన్సిలర్ ఎ. సుధీర్ గౌడ్ పాల్గొన్నారు.
అనంతరం ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడాంశాల్లో ఇంట్రామ్యూరల్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమన్వయం, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని అతిథులు పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.సామ్య పర్యవేక్షణలో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## తల్పునూరు గ్రామంలో బీఎస్పీ బూత్ కమిటీ నిర్మాణం

• 316వ బూత్ అధ్యక్షుడిగా కల్మూరి కిరణ్ ఎన్నిక



రేవల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): రేవల్లి మండలంలోని తల్పునూరు గ్రామంలో బూత్ కమిటీ నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా అధ్యక్షులు మిద్దె మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటి మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ 316వ బూత్ ప్రెసిడెంట్‌గా కల్మూరి కిరణ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బూత్ కమిటీ సభ్యులుగా: వైస్ ప్రెసిడెంట్: వడ్డేమాన్ రాము, సెక్రటరీ: వడ్డేమాన్ చిన్న బుడ్డయ్య, సెక్రటరీ: గాలిగాళ్ళ శివకుమార్, సెక్రటరీ గా బైని వేణు ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన బూత్ కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. బహుజనుల ఐక్యతే మన బలమని, బహుజన రాజ్యమే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## చేర్యాల కేజీబీవీ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

• చేర్యాల ఎంఈఓ బైర నరేందర్ వెల్లడి



చేర్యాల, సెప్టెంబర్ 02(జనంసాక్షి): స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజీబీవీ), చేర్యాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీల వివరాలు.. సహాయక వంట మనిషి 2 పోస్టులు, వెట్ స్వీపర్ 1 పోస్టు, అర్హతలు ఇవే 7వ తరగతి పాసై ఉండాలని, చేర్యాల మండలానికి చెందిన మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. జీతం రూ.9,750 ఉంటుందని తెలిపారు.
దరఖాస్తు విధానం ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 3న ఉదయం 10 గంటల నుండి 7వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు చేర్యాల కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ కు దరఖాస్తు సమర్పించాలని సూచించారు. జతచేయవలసిన పత్రాలు వ్యక్తిగత దరఖాస్తు ఫారం, ఫోటో, ఆధార్ జిరాక్స్, 7వ తరగతి మార్కుల మెమో జత చేయాలని, అర్హత గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

## కొండపోచమ్మ సాగర్‌లో యువకుడు గల్లంతు



మార్కుక్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): స్నేహితులతో సరదాగా కొండపోచమ్మ సాగర్‌కు వచ్చిన డిగ్రీ విద్యార్థి నేపాలి మోహన్ ప్రసాద్ (18) ప్రమాదవశాత్తు నీటిలో జారిపడి మృతి చెందాడు. హైదరాబాద్ బోయినపల్లికి చెందిన మోహన్ ప్రసాద్ సైనిక్‌పురి భవన్స్ వివేకానంద డిగ్రీ కళాశాలలో చదువుతున్నాడు. నీటిలో గల్లంతైన విషయం తెలుసుకున్న ములుగు పోలీసులు, స్థానికులు గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం పోస్టుమార్టం కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. సాగర్ పరిసరాల్లో ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా సందర్శకులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## 70వ ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడా పోటీలు



గుండుమాల్ సెప్టెంబర్ 2(జనంసాక్షి): పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ గుండుమాల్ పాఠశాల లో 70వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడా పోటీలు సెలక్షన్లను రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి, స్థానిక పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఈ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి అన్ని స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల నిర్వహణకు టీపీయూఎస్ (తపస్), పీఆర్టీయూ -టి ఎస్, టి ఎస్ యు టి ఎఫ్ మం డల ఉపాధ్యాయ సంఘాలు ఆర్థిక సహాయం అందించి సహకరించినందుకు క్రీడాకారు లు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. క్రీడా ఉపాధ్యాయులు స్వప్న, ఇలియాస్, సరఫరాజ్ సాదిక్ తదితరులు పోటీలను నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్, సాయప్ప, ప్రవంతి, మధుసూదన్ తదితరులతో పాటు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది



అయిజ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): అయిజ అపోలో మెడికల్ షాప్ సమీపంలో బైక్‌పై వెళ్తున్న 45 సంవత్సరాల వయస్సు గల ఆంజనేయులు అదుపుతప్పి కిందపడిపోయారు. మద్యం మత్తులో ఉండి ప్రమాదానికి గురైన ఆయన తలకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలో ఉన్నారు.
సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని పేషెంట్‌కు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.
108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఇశ్రాయేలు మరియు పైలట్ ఈదన్న చూపిన నిజాయితీని స్థానిక ప్రజలు అభినందించారు.
ప్రాణాలను కాపాడటమే కాకుండా, తమ వద్దకు వచ్చిన బాధ్యతను నిజాయితీతో నిర్వర్తిస్తూ 108 సిబ్బంది నిజాయితీకి మారుపేరుగా నిలిచారని ప్రజలు ప్రశంసించారు. ప్రాణ రక్షణలో సేవాభావం బాధ్యతలో నిజాయితీ అదే 108 సిబ్బంది ప్రత్యేకత అని ప్రజలు అన్నారు.



## పాదరక్షలు వరుస క్రమంలో

పాపన్నపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): యూరియా కోసం అన్నదాతలు నానా ఇబ్బందులు పడుతున్నారు. యాప్‌తో గ్రామీణ రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సర్వర్ లోపాల కారణంగా బుధవారం పాపన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు పాదరక్షలు వరుస క్రమంలో పెట్టి కార్యాలయ భవనాల నీడన పడిగాపులు కాస్తున్నారు. యూరియా కోసం రైతన్నలు బాధ పడకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,అధికారులు తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ భగ్గు



జహీరాబాద్, సెప్టెంబరు 2(జనంసాక్షి): ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం జహీరాబాద్‌లో ఆందోళన చేపట్టారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మాపూర్‌లో ఘనంగా మొదటి 'వి.జి.పి.పి' గ్రామ సభ



నవాబుపేట్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి): నవాబుపేట్ మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ పంచాయతీలో వి.జి.పి.పి (VGPP) మొదటి గ్రామ సభ బుధవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సభకు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు మరియు ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, మరియు రాబోయే రోజుల్లో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులపై సభలో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామ సభ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పంచాయతీ వర్గాలు కృతజ్ఞతలు తెలిపాయి.

## నేత్రదానంపై అవగాహన కార్యక్రమం

• నేత్రదానంతో మరొకరి జీవితంలో వెలుగులు నింపొచ్చు
• విద్యార్థులతో నేత్రదాన ప్రతిజ్ఞ

పెద్ద శంకరంపేట. సెప్టెంబరు 2 (జనంసాక్షి):
నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని శంకరంపేట-ఎ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేత్రదానం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, సమాజంలో నేత్రదానంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. నేత్రదానం ద్వారా చూపును కోల్పోయిన వారికి వెలుగును అందించే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమంలో సూచించారు.

# ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు ఈనెల 7వ తేదీ చివరి అవకాశం



**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మండల కేంద్రమైన జగదేవ్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేద, మధ్యతరగతి విద్యార్థుల కోసం వివిధ కోర్సుల్లో అడ్మిషన్లకు ఈనెల 7వ తేదీ చివరి అవకాశం కల్పిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చాందీ కుమారి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో ఎంపీసీ బీపీసీ సిఇసి హెచ్ఈసి ఈటి కోర్సులతోపాటు ఈ సంవత్సరం ఎంపిహెచ్ డబ్ల్యు కోర్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఆసక్తి కలిగిన పరిసర ప్రాంతాల విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాగా అడ్మిషన్లకు సెప్టెంబర్ 7వ తేదీ వరకు గడువు ఉన్నందున, విద్యార్థులు ఆలస్యం చేయకుండా కళాశాలను సంప్రదించి తమకు నచ్చిన కోర్సులో ప్రవేశం పొందాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు మంచి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. పరిసర గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి పెద్ద సంఖ్యలో అడ్మిషన్లు పొందాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విజయ్ కుమార్, శ్రీలత, శ్రీనివాస్ చారి, శ్రీధర్, శేఖర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మోహన్ దాస్, శ్రీనివాసరావు, స్వామి, సతీష్, ప్రకాష్, శ్రేయ, మేఘన, వెంకటస్వామి సాయి ప్రసాద్ పద్మ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ హాల్లో ఎస్.ఐ.ఆర్ విచారణలు ప్రారంభం

**• మున్సిపల్ కమిషనర్ ఎం.గిరీష్**



**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఫామ్స్ వెరిఫికేషన్, వ్యక్తిగత విచారణలు మున్సిపల్ కమిషనర్ ఎం.గిరీష్, అదనపు తహసీల్దార్ అజయ్ సమక్షంలో ప్రారంభమయ్యాయి. మున్సిపల్ పరిధిలోని 3 పోలింగ్ స్టేషన్ల నోటీసులపై బుధవారం నుంచి విచారణ చేపడుతున్నారు. ఉదయం ఏర్పాట్లలో కొంత ఆలస్యం జరిగి ప్రజలకు అసౌకర్యం కలగడంపై అధికారులు క్షమాపణలు తెలిపారు. అనంతరం బిఎల్ఓ లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి మధ్యాహ్నం నుంచి విచారణను వేగవంతం చేశారు. విచారణకు వచ్చే ప్రజలు తప్పనిసరిగా ఒరిజినల్ పత్రాలు తెచ్చి అధికారులకు సహకరించాలని, నో మ్యాపింగ్ కేసులు ఉన్నవారు మున్సిపల్ ఆఫీసులోను, డిస్క్రిపెన్సీ ఉన్నవారు నిర్ణీత తేదీలోపు బిఎల్ఓల వద్ద పత్రాలు సమర్పించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది, బిఎల్ఓలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

**• వెంకట్రాములు ముదిరాజ్**



మక్తల్, సెప్టెంబర్ 02 (జనంసాక్షి) వర్షాల్లేక తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన నారాయణపేట జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములు ముదిరాజ్ డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా వర్షాలు కురవక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగు చేసిన పంటలన్నీ కళ్లముందే ఎండిపోవడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ?పెట్టుబడుల కోసం చేసిన అప్పులు తీర్చే మార్గం లేక, బతుకుదెరువు కోసం జిల్లా రైతులు, కూలీలు మళ్లీ హైదరాబాద్, ముంబై, పూణే వంటి నగరాలకు వలస బాట పడుతున్నారని వెంకట్రాములు ముదిరాజ్ పేర్కొన్నారు. మరోవైపు భూగర్భ జలాలు అడుగంటి, సకాలంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడంతో బోరు బావుల కింద సాగు చేసిన పంటలు సైతం నిలువునా ఎండిపోతున్నాయని మండిపడ్డారు. ఎండిపోయిన పత్తి పంటకు ఎకరాకు రూ.50,000, అలాగే మక్కజొన్న, పొద్దుతిరుగుడు, కంది పంటలకు ఎకరాకు రూ.40,000 చొప్పున పరిహారం చెల్లించాలి. జిల్లాలోని అన్ని మండలాల్లో వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేయించి, పంట నష్టాన్ని అంచనా వేయాలి. ?రైతులు బ్యాంకుల్లో తీసుకున్న వ్యవసాయ రుణాలకు సంబంధించిన వడ్డీని పూర్తిగా మాఫీ చేయాలి. ?రైతులకు నిరంతరాయంగా, నాణ్యమైన వ్యవసాయ విద్యుత్ సరఫరా అందించాలి. ?రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలపై వెంటనే స్పందించాలని, లేనిపక్షంలో కరువు ప్రకటన, విద్యుత్ కోతలపై బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# డ్రగ్స్,మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక తనిఖీలు: రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి



**నారాయణపేట, సెప్టెంబర్ 2(జనంసాక్షి):** డ్రగ్స్, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా బుధవారం నారాయణపేట మండలంలోని కోటకొండ గ్రామంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చినట్లు రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా బస్ స్టాండ్ పాన్ షాపులు, కిరణం తది తర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల రవాణా, నిల్వ, విక్రయాలు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను విని యోగిస్తున్నా, రవాణా చేస్తున్నా లేదా సరఫరా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టే బుల్ వెంకటేష్, నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్ , తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయాలి: గవినోళ్ల శ్రీనివాస్



**మద్దూరు, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని టీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. కొడంగల్ నియోజకవర్గంలో రూ.2 వేల కోట్ల రోడ్డు పనులను ఆంధ్ర ప్రాంత కాంట్రాక్టర్‌కు అప్పగించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. లగచర్ల, హకీంపేట్ ప్రాంతాల్లో స్థానికుల భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కంపెనీలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని మండలాలకు సమాన అభివృద్ధి, నూతన మండలాల్లో పోలీస్‌స్టేషన్లు, అమరగడ్డ కాలనీలో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మించాలని డిమాండ్ చేశారు. రోడ్డు విస్తరణలో ఇళ్ల తొలగింపును నివారించేందుకు ప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని కోరారు. ఉద్యమకారుల హామీలు అమలు చేయాలని, కవితపై అసభ్య పోస్టుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ అనిల్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# వెయ్యి రోజుల పాలన కాదు.. దగా పాలన



**అయిజ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ అయిజ రాయచూరు చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వివరిస్తూ ఫ్లెక్సీలు ప్రదర్శించి, బాకీ కార్డులు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అరాచకాలు పెరిగాయని ఆరోపించారు. మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్
# బకాయిలను విడుదల చేయాలి



**వెల్దండ, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ,ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం వెల్దండ తహసిల్దార్ బీశ్వ కార్తీక్ కుమార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసి నాయకులు సైదులు మహారాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు 14 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల అనేది ఆర్థిక సమస్య కాదని, పేద విద్యార్థుల చదువుకు సంబంధించిన సమస్య అని,ఫీజు రియంబర్స్మెంట్ తో సంబంధం లేకుండా కాలేజీలు,పాఠశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను ఇచ్చే విధంగా కొత్త జీవోను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరాటే రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.9.50 కోట్లతో సీసీ రోడ్లు, భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ



**అమరచింత, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మున్సిపాలిటీ ఆరో వార్డు బుధవారం రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి ఆదేశం అనుసారంగా రాష్ట్ర వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ సూచన మేరకు బీసీ కాలనీలో మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి యాదవ్ సీసీ రోడ్డు భూమిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. పట్టణం లోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను చేపట్టినట్లు వారు తెలిపారు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ. 9.50 కోట్ల కోట్ల నిధులతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.7 కోట్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.2.50 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో పట్టణంలోని పలు కాలనీల్లో దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు మంత్రివర్యులు వాకిటి శ్రీహరి గారు నిధులు మంజూరు చేయడంతో అమరచింత పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీసీ కాలనీలో సీసీ రోడ్ల కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

బీసీ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా సరైన సీసీ రోడ్లు లేకపోవడం, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ నారు కాలనీలో వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచి బురదమయంగా మారడం, మురుగునీరు ఏర్పడడం కాలనీ ప్రజలు వెళ్లేందుకు కాలువలు సక్రమంగా లేకపోవడం తో ఇబ్బందులు పడ్డారని వారు తెలిపారు. ఇప్పుడు మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో ఆరో వార్డు కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందని స్థానికులు పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజలు మంత్రి వాకిటి శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాధ అరుణ్ కుమార్ ,పట్టణ అధ్యక్షుడు రవికాంత్, జిల్లా కార్యదర్శి తెలుగు రమేష్, మండల అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, కమలాకర్ గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు కో ఆప్షన్ నెంబర్స్ అజయ్ అమరచింత మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, కాలనీవాసులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేని కలిసిన

## మెదక్ జిల్లా పోలీస్ అసోసియేషన్

• పోలీస్ క్యాంటీన్ కొరకు 20 లక్షల స్పెషల్ ఫండ్ మంజూరు



**మెదక్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** ఇటీవల ఎన్నికైన మెదక్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు అంతొల్లా అభిలాష్, వైస్ ప్రెసిడెంట్ సందీప్ రెడ్డి, జెనరల్ సెక్రటరీ నరేష్, రాము ఆధ్వర్యంలో జిల్లా కమిటీ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి మెదక్ జిల్లా పోలీస్ స్టోర్, క్యాంటిన్ బిల్డింగ్ సంక్షన్ కొరకు 20 లక్షలు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి 20 లక్షలు మంజూరు చేసారు. ఎమ్మెల్యే కి జిల్లా పోలీస్ అసోసియేషన్ ధన్యవాదములు తెలిపారు. కమిటీ సభ్యులు ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్య నారాయణ, విజయ్, గంగమని, భాగ్యలక్ష్మి, సరిత, రేణుక, గోపాల్, నర్సింలు, పరమేశ్వర్, లక్ష్మీ నారాయణ, నర్సిములు, భూషణం, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి



**నారాయణపేట, సెప్టెంబర్ 2(జనంసాక్షి):**
నారాయణపేట మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో పాము కాటుకు గురై మృతి చెందిన విద్యార్థి రంజిత్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. గత నెల 6వ తేదీన ఎక్లాస్పూర్ గ్రామంలోని పాఠశాల తరగతి గదిలో రంజిత్ పాము కాటుకు గురయ్యాడు. ఈ విషాద సమయంలో వారికి అండగా ఉంటా మని భరోసా కల్పించారు. మనోధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. విద్యార్థి పాఠశాలలో పాము కాటుకు గురై మృతి చెందడం అత్యంత బాధాకరమైన ఘటన అని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాల ని ఆయన కోరారు.

### కాంగ్రెస్ 1000 రోజుల

## పాలనలో 1000 అబద్ధాలు: బీజేపీ



**కృష్ణ, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన లో ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలమైందని మండల బీజేపీ అధ్యక్షుడు నల్లె నర్సప్ప, బీజేవైఎం అధ్యక్షుడు వొట్టేవోళ్ల సురేష్ విమర్శించారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహాలక్ష్మి కింద నెలకు రూ.2,500, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలు పూర్తిగా అమలు కాలేదన్నారు. రైతు భరోసాను రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పెంచుతామని చెప్పి అమలు చేయలేదని, ఆసరా పింఛన్లు రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్లు రూ.4,016 నుంచి రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చినా నెరవేర్చలేదన్నారు. రూ.39,500 కోట్ల రుణమాఫీ హామీలో కేవలం రూ.18 వేల కోట్లే మాఫీ చేశారని ఆరోపించారు. భూమిలేని రైతులకు రూ.12 వేల సాయం, రూ.500 బోనస్ వంటి హామీలు కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు.
అసెంబ్లీలో రెండు లక్షల ఉద్యోగాల జాబ్ క్యాలెండర్ ప్రకటించి, 70 వేల పోస్టులు భర్తీ చేశామని ప్రభుత్వం చెబుతున్నా లెక్కలు సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై భవిష్యత్తులో బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో దండు రాఘవేంద్ర, సచిన్ భట్, నారాయణ్ భట్, డీకే కిష్టప్ప, అజిత్ దీక్షిత్, సి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో భాగంగా గుర్తించిన అనామలీస్, నాన్-లింక్డ్ కేసులను నిబంధనల ప్రకారం పరిష్కరించి, ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. బుధ వారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం కొనసాగుతున్న క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా అనంతరం గుర్తించిన కేసులపై సమీక్షించారు. జిల్లాలో మండలాల వారీగా గుర్తించిన అనామలీస్, నాన్-లింక్డ్ కేసులు, జారీ చేసిన నోటీసులు, నోటీసులు అందించిన వారి వివరాలు, పెండింగ్‌లో ఉన్న కేసుల పూర్తి సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారు లను ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీలో అవసర మైన ఆధారాలతో హాజరయ్యేలా బీఎల్‌వోలు అవగాహన కల్పించాలని తెలి పారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఆమోదించబడిన డాక్యు మెంట్లలో ఏదైనా ఒకదాన్ని సమర్పించినప్పుడు, సంబంధిత పత్రాలను పరిశీ లించి స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ ప్రక్రియ ఉద్దేశం అర్హులైన ఓటర్లను తొలగించడం కాదని, అవసరమైన ఆధారాల ద్వారా వారి వివరాలను ధృవీకరించడమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. వివా హం, వలస, కుటుంబ వివరాల్లో మార్పులు, తల్లిదండ్రుల డాక్యుమెంట్లు అందుబాటులో లేకపోవడం వంటి ప్రత్యేక కేసులను నిబంధనల మేరకు పరిశీలించాలని తెలిపారు. ఇప్పటికీ ఆన్‌లైన్‌లో లింక్ చేసుకునే అవకాశం ఉన్న నాన్-లింక్డ్ కేసులను సంబంధిత వ్యక్తులకు తెలియజేసి వెంటనే పూర్తి చేయించాలని సూచించారు. ప్రతి బీ ఎల్ వో తమ పరిధిలోని కేసులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అవసరమైన డాక్యుమెంట్లు మరియు కేసుల పురోగతితో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. క్లిష్టమైన కేసులను ప్రత్యేకంగా గుర్తించి, అవసరమైన సందర్భాల్లో ఉన్నతాధికారుల మార్గదర్శ కాలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిష్పక్ష పాతంగా, పారదర్శకంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అంబ దాస్ రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారి గఫార్, డిప్యూటీ తాసిల్దార్ రాజేశ్వరి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్యాభవిష్యత్తును కాపాడాలని ఏబీవీపీ నాగర్‌కర్నూల్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. నిధుల విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ ఏబీవీపీ రాష్ట్ర పిలుపు మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట భారీ ఆందోళన చేపట్టారు. సుమారు 800 మంది విద్యార్థులు క్యాంప్ ఆఫీస్‌ను ముట్టడించి నినాదాలు చేయడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది.
విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి విద్యార్థుల వద్దకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
**ఏబీవీపీ జిల్లా కన్వీనర్ మొక్తాల శంతన్ మాట్లాడుతూ..** నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజు బకాయిల కారణంగా కళాశాలల్లో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందని, పరీక్షలు రాయడం, సర్టిఫికెట్లు పొందడం, తదుపరి విద్యలో ప్రవేశాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. అర్హులైన విద్యార్థుల ఖాతాల్లో నిధులు వెంటనే జమ చేయాలని, ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా కళాశాలలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.






జిల్లాలోని బీసీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు, అదనపు భవనాల కొరత వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసం కోల్పోయిన రేవంత్... ప్రభుత్వానికి పాలించే నైతికత లేదు



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమవుతామని గతంలో కేసీఆర్ చెప్పిన మాటలు నేడు నిజమయ్యాయని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పాలించే నైతిక హక్కు లేదని ఆరోపించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను నిరసిస్తూ రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ సంక్షేమ పాలన మళ్లీ రావడం తథ్యమని, రాష్ట్రంలో సుభిక్షమైన పాలన సాగడం ఖాయమని నిరంజన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సభకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలిరావడం చూస్తుంటే రేవంత్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు, 420 హామీలు, 11 డిక్లరేషన్లలో ఎన్ని అమలు చేశారని మహిళలను ప్రశ్నించగా, చాలా హామీలు అమలు కాలేదని వారు నిరసన వ్యక్తం చేశారని తెలిపారు.

**కేసీఆర్‌ను విమర్శించడం తగదు...**

తెలంగాణను సాధించి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లిన కేసీఆర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించడం సరికాదన్నారు. కేసీఆర్ హయాంలో 24 గంటల విద్యుత్, రైతులకు మద్దతు వంటి పలు కార్యక్రమాలు అమలయ్యాయని, ప్రస్తుతం రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రానికి రావాల్సిన నికర జలాల విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణ నీటి వాటాను ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు అప్పగిస్తున్నారని విమర్శించారు.

**ఉద్యోగాలు, సంక్షేమంపై విమర్శలు...**

కేసీఆర్ హయాంలో 2.05 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 1.63 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని నిరంజన్‌రెడ్డి తెలిపారు. మరో 43 వేల ఉద్యోగాల భర్తీకి ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ 100 రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. విదేశీ విద్యకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సాయం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు అమలు





చేశామని తెలిపారు. నిరుద్యోగ భృతి, వృద్ధులకు రూ.4 వేల పింఛన్ హామీలు అమలు కాలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం, పరిశ్రమలు, ఐటీ రంగాల్లో ఉపాధి అవకాశాలు పెరిగాయని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన ప్రభుత్వం ప్రజలను ఏమార్చితే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలన చూసి విపక్షాలకు అసూయ: ఎమ్మెల్యే మేఘారెడ్డి





**ఖిల్లా ఘనపురం, సెప్టెంబర్,02 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాజకీయ విమర్శలు చేస్తున్నారని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి విమర్శించారు. మండల పరిధిలోని సోలీపూర్ నుంచి ఘనపురం వరకు బుధవారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో డిసిసి అధ్యక్షుడు శివసేన రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు టి.సాయిచరణ్ రెడ్డిలతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రయాణికుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగించారు.

ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించిన బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ప్రజల పక్షాన మాట్లాడుతున్నట్లు నటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చారో ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో స్పష్టం చేయాలని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్ర వైఖరిని ఎండగట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని డిసిసి అధ్యక్షుడు శివసేన రెడ్డి స్పష్టం చేశారు. విద్యా, వైద్యం, సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నవనీత, దిశ కమిటీ జిల్లా సభ్యులు రవి నాయక్, మండల అధ్యక్షుడు కొత్తగోల్ల కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మం, సింగల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సింగల్ విండో ఉపాధ్యక్షులు క్యామ రాజు, ఓబీసీ నాయకులు నందిమల్ల చంద్రమౌళి, సోలీపూర్ సర్పంచ్ సింధు శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు శివకుమార్ నాయుడు, ఆగారం ప్రకాష్, పాండు సాగర్, జస్వంత్, రోహిత్,నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న
# కోర్టు సముదాయ నిర్మాణ స్థల పరిశీలన



**నారాయణపేట సెప్టెంబర్ 2(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా ఎస్సీ ఎస్టీ,జిల్లా కోర్టు భవన సముదాయాల నిర్మాణం కోసం ఈ నెల 4న పోర్టు పోలియో జడ్జి అనిల్ జూపట్టి వస్తున్నారని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డితెలిపారు. బుధవారం జడ్జి అనిల్ కుమార్ జూపట్టి నీ కలిసి సన్మానించారు. ఈ పరిశీలనలో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాదులు నారాయణ,భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దదగడలో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ

- **బీఆర్ఎస్‌లోకి పలువురు మాజీ ప్రజాప్రతినిధులు**



**చిన్నంబావి, సెప్టెంబర్2 (జనంసాక్షి):** మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత గ్రామమైన పెద్దదగడలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతోనే పార్టీని వీడుతున్నట్లు వారు తెలిపారు. పెద్దదగడను 100 రోజుల్లో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చినా పట్టించుకోలేదని విమర్శించారు. బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు, గ్రామాభివృద్ధిపై ప్రభుత్వం విఫలమైందన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు పెరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో కంచి జ్ఞానేశ్వరి కరుణాకర్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రాముడు, పురేందర్, రమేష్, మునీశ్వర్, వెంకటేష్‌గౌడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు.. ఆరు గ్యారంటీలు.. అంతా మోసమే

- **కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు దగా పడ్డారు: మర్రి జనార్ధన్‌రెడ్డి**





**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసిందని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మర్రి జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బుధవారం నాగర్‌కర్నూల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన నిర్వహించారు. గాంధీ పార్క్ నుంచి ప్రారంభమైన ర్యాలీ నల్లవెల్లి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది.

ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా రూ.500 గ్యాస్ సిలిండర్, రైతు భరోసా రూ.15 వేలు, మహిళలకు నెలకు రూ.2,500, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్, నిరుద్యోగ భృతి వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, వికలాంగులను ప్రభుత్వం విస్మరించిందన్నారు.

**రైతులు, యువతను విస్మరించారు...**

రైతులకు సాగునీరు, ఎరువులు, విద్యుత్, గిట్టుబాటు ధర, రుణమాఫీ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. యూరియా కోసం యాప్‌లో నమోదు చేయాలని చెప్పడం విడ్డూరమన్నారు. విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, నిరుద్యోగ భృతి హామీని విస్మరించారని అన్నారు. ఉద్యోగాల భర్తీ కూడా గత ప్రభుత్వ నోటిఫికేషన్ల ద్వారానే జరుగుతోందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటున్న సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని సవాల్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఏడు రోజుల పాటు నిరసనలు నిర్వహిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని, రేవంత్‌రెడ్డిని ఇంటికి పంపడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలకు 'బాకీ కార్డు'! వెయ్యి రోజులు గడిచినా హామీల అమలేది?

- **మెదక్‌లో 420 అడుగుల ఫ్లెక్సీతో బీఆర్ఎస్ భారీ నిరసన**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ ఏ. పద్మ దేవేందర్ రెడ్డి**





**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం.పద్మాదేవేందర్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం మెదక్‌లో భారీ నిరసన చేపట్టారు. పద్మాదేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు అంబేద్కర్ చౌరస్తా నుంచి రాందాస్ చౌరస్తా వరకు 420 అడుగుల ఫ్లెక్సీతో ప్రదర్శన నిర్వహించి, హెడ్ పోస్టాఫీసు వద్ద ధర్నా చేశారు. అనంతరం ప్రజలకు 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు.

**పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ...** మహిళలకు నెలకు రూ.2,500, పింఛన్లు రూ.4 వేలకు పెంపు, కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం వంటి హామీలు అమలు కాలేదన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. "మాటలు కోటలు దాటుతున్నాయి.. కాళ్లు మాత్రం కదలడం లేదు" అన్న చందంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగుతోందని విమర్శించారు. రైతుబంధు, రైతుబీమా సక్రమంగా అందడం లేదని, యూరియా కోసం ఆన్‌లైన్ విధానాల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

**మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ...** రుణమాఫీ, రైతు బంధు, రైతుబీమా విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. **కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...** వెయ్యి రోజుల్లో ప్రజలకు చెప్పుకోదగ్గ మేలు జరగలేదన్నారు. హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, అవసరమైతే ప్రజల కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్లు, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్‌లో
# ఘణంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- **జేండా అవిష్కరణ అనంతరం అనాథాశ్రమ విద్యార్థులకు పండ్ల పంపిణీ**
- **జనసేన సిద్ధాంతాలే మార్గదర్శకం: ఉమ్మడి జిల్లా ఇంచార్జి మేడ రామకృష్ణ**



**మహబూబ్‌నగర్ బ్యూరో సెప్టెంబర్ 02(జనంసాక్షి):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాయి. ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మేడ రామకృష్ణ గారు ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మేడ రామకృష్ణ స్పష్టం చేశారు.

లిజన్మదిన వేడుకల సందర్భంగా భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మేడ రామకృష్ణ గారితో పాటు పార్టీ నాయకులు, విశేష సంఖ్యలో హాజరైన కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు సేవ చేసేందుకు ఆయనకు మరింత శక్తి లభించాలని నాయకులు ఆకాంక్షించారు. సేవా దృక్పథంలో భాగంగా స్థానిక అనాథాశ్రమ పాఠశాలలో విద్యార్థులకు, చిన్నారులకు పండ్లు, ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. పవన్ కళ్యాణ్ చూపిన మార్గంలో నడుస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడమే ధ్యేయమని జనసేన నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనా రాష్ట్ర అధికార ప్రతినిధి పెందం హైందవి రెడ్డి తో పాటుగా జిల్లా నాయకులు రాఘవేందర్, చిల్లా జనార్దన్ రెడ్డి, శ్రీవల్లి,కనకదుర్గ పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.లి

# ఓటర్ల జాబితా సవరణపై అదనపు కలెక్టర్ హరిప్రియ సమీక్ష

• ఓటర్ల జాబితా సవరణపై సమావేశం



**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నమోదు అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెప్టెంబర్ 5, 6 మరియు 12, 13 తేదీల్లో నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార దినాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దినాల్లో ముసాయిదా జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవడంతో పాటు కొత్త నమోదు (ఫారం-6), తొలగింపులు (ఫారం-7), సవరణల (ఫారం-8) కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. నోటీసుల పరిష్కారాన్ని నిబంధనల ప్రకారం వేగవంతం చేస్తామని, ఓటర్లు, నాయకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సమావేశంలో జడ్చర్ల తహసీల్దార్, అదనపు తహసీల్దార్, ఎన్నికల సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దొడగుంటపల్లిలో దోమల నివారణకు పైరిత్రం పిచికారీ



**పెద్దమందడి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దొడగుంటపల్లి గ్రామంలో జిల్లా సబ్ యూనిట్ అధికారి ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం దోమల నివారణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సబ్ యూనిట్ అధికారి ఓం ప్రకాష్, స్థానిక వైద్య సిబ్బంది గ్రామాన్ని సందర్శించి పంచాయతీ సిబ్బందిచే గృహాలలో దోమల నివారణకు పైరిత్రం మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వచ్చే జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో ఎక్కువ రోజుల పాటు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. జ్వరాలతో బాధపడుతున్న అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామస్వామి, జిల్లా ఏఎల్ఓ బృందం సభ్యులు గంధం రాజు, గోపాల్ రెడ్డి, లక్ష్మణ్, సతీష్ కుమార్, ఏఎన్ఎం నాగసుధా, ఆశా పద్మ మరియు భారతి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• ఎస్ఐ వెంకటేష్ గౌడ్



**పెబ్బేరు, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెబ్బేర్ ఎస్ఐ వెంకటేష్ గౌడ్ సూచించారు. బుధవారం సైబర్ జాగృత దివస్ సందర్భంగా పెబ్బేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిజిటల్ చెల్లింపుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వివరాలు వెల్లడించొద్దని తెలిపారు ఆన్‌లైన్ షాపింగ్ మోసాలపై మాట్లాడుతూ తక్కువ ధరలకు వస్తువులు అందిస్తామని చెప్పే నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్రకటనలను నమ్మవద్దని సూచించారు. నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు, రీఫండ్ లింకులు, ఫేక్ ఆఫర్ల ద్వారా మోసాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్లను మండపాల వద్ద ప్రదర్శించాలని సూచించారు. డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ షాపింగ్ మోసాలు, పెట్టుబడి మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఎస్ఐ కోరారు.

# కాంగ్రెస్ దాడులకు నిరసనగా జడ్చర్లలో బీజేపీ ధర్నా



**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** రాష్ట్రంలో బీజేపీ కార్యాలయాలపై కాంగ్రెస్ నాయకుల దాడులను నిరసిస్తూ బుధవారం జడ్చర్ల పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన ధర్నానిర్వహించారు . ఈ సందర్భంగా తెలంగాణ సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, మండల అధ్యక్షుడు రామకృష్ణ నాయకత్వంలో జరిగిన నిరసనలో భౌతిక దాడుల సంస్కృతిని ఖండించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, ఎంబీ బాలకృష్ణ, సీతారాం, వెంకట్, మల్లేష్, సామల నాగరాజు, నర్సింహులు, శ్రీనాథ్, మహేష్ యాదవ్, రమేష్, గుండప్ప, శేఖర్, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్, మోహన్ నాయక్, శివకుమార్ యాదవ్ తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలి: కలెక్టర్ ఖుష్బూ గుప్తా





**జడ్చర్ల, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** జడ్చర్ల మండలం ఖానాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బుధవారం విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న భూముల రిసర్వే పనులతో పాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రిసర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, భూముల వివరాలు, హద్దులు పక్కాగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో భూ వివాదాలు తలెత్తకుండా రిసర్వేకు గ్రామస్థులు సహకరించి, తమ భూములకు సంబంధించిన సరైన వివరాలు అందించాలని కోరారు. అనంతరం పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. గుడ్లు, ఇతర పౌష్టికాహారం నిబంధనల ప్రకారం అందుతున్నాయా అని ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రంలో విద్యుత్, లైటింగ్, ఫ్యాన్ల సమస్యలను గుర్తించారు. విద్యుత్ కనెక్షన్ సమస్యను తక్షణమే పరిష్కరించి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
గ్రామంలో విద్యుత్ సరఫరాలో వోల్టేజ్ హెచ్చుతగ్గులు, తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని సర్పంచ్, గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. పర్యటనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్‌రావు, సర్పంచ్ సర్వోత్తమ్‌రెడ్డి, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన విఫలం: రాజేందర్‌రెడ్డి




**నారాయణపేట జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తయిందని సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన 420 హామీల్లో చాలా వరకు అమలు కాలేదని ఆరోపించారు. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్ఎస్ కార్యాలయం నుంచి సత్యనారాయణ కూడలి వరకు 420 అడుగుల ఫ్లెక్సీతో భారీ ర్యాలీ నిర్వహించారు.
**ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ..** పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పింఛన్లు రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, వికలాంగుల పింఛన్లు రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. చేనేత, కల్లుగీత, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు తదితర వర్గాలకు సంక్షేమ పథకాలు అందడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్ర ఖజానాను దోచిపెట్టడమే పాలనా విధానంగా మారిందని ఆరోపించారు.
బీఆర్ఎస్ హయాంలో నారాయణపేటలో మంజూరైన వ్యవసాయ కళాశాల, అతిథి గృహం నిధులు ఇతర ప్రాంతాలకు తరలిపోవడం, సేవాలాల్ భవనం పనులు ఆలస్యం కావడం, ఎస్పీ కార్యాలయానికి శిలాఫలకం వేసినా పనులు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాల సమస్యలు పరిష్కరించలేదన్నారు.
ఇసుక, ఒండ్రుమట్టి వ్యవహారాల్లో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. దామరగిద్ద, కోయిలకొండ, నారాయణపేట, మరికల్, ధన్వాడ మండలాల్లో అవినీతి పెరిగిందన్నారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ప్రజల ముందు ఎండగడతామని హెచ్చరించారు. హామీలను వెంటనే అమలు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ: ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి



**తెలకపల్లి, సెప్టెంబర్ 02 (జనంసాక్షి):** మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి బుధవారం మండల పరిధిలోని లక్నారం ఎంపీహెచ్ఎస్, గౌరెడ్డి పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా లక్నారం పాఠశాలను సందర్శించి నూతనంగా నిర్మించిన వంటగదిని, నాలుగో తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) వినియోగిస్తూ బోధన చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి కూరగాయలు నాణ్యతతో, రుచికరంగా ఉండేలా వంట సిబ్బందికి సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో టీఎల్ఎం వినియోగం, రెమిడియేషన్ తరగతుల నిర్వహణ, నెలవారీ విద్యా సామర్థ్యాల సాధనపై దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రతిరోజూ విద్యార్థులతో లైబ్రరీ పుస్తకాలు చదివిస్తూ వారి పఠన సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. పాఠశాలలో ఎఫ్ఏ, లైబ్రరీ, పీటీఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా గౌరెడ్డిపల్లి జెడ్పీహెచ్ఎస్‌ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆకుకూర పప్పును రుచికరంగా తయారు చేయాలని, వారానికి తప్పనిసరిగా మూడు గుడ్లు అందించాలని వంట సిబ్బందికి సూచించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేయాలని, ఈ నెలలో ఎఫ్ఏ-2 పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఖాన్ అకాడమీ కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సీఆర్పీ శ్యాంసుందర్, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం వల్ల భూసారం

• ఆత్మ డిపి.డి.జగ్గునాయక్



**మల్దకల్, సెప్టెంబర్ 2(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంమద్దెలబండ గ్రామంలో బుధవారం రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ )ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం,నూనె గింజల పంటలు,భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగంపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆత్మ డిపిడి జగ్గునాయక్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని,ప్రకృతి వ్యవసాయం వలన భూసారం పెరుగుతుందని పురుగులు,తెగులు తాకిడి తగ్గుతుందని, భూమికి నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం పెరుగుతుందని రైతులకు తెలియజేశారు. రైతులందరూ భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని, భూసార పరీక్షల సూచన మేరకు ఎరువులను వాడాలని వ్యవసాయ సంచాలకులు ప్రతాప్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు రాజశేఖర్, వ్యవసాయ ఏ ఈఓ ప్రసన్న, సర్పంచ్ తిమ్మప్ప, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

- 420 అడుగుల భారీ బ్యానర్‌తో తెలంగాణ కూడలిలో బీఆర్ఎస్ నిరసన

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బుధవారం మహబూబ్‌నగర్ తెలంగాణ కూడలిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 420 అడుగుల భారీ బ్యానర్‌తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరిచిపోయిందని, అన్ని వర్గాలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రజలకు వేల కోట్ల రూపాయలు బాకీ పడిందని ఆరోపించారు.

22ఏ జాబితాలో ప్రైవేట్ భూములను చేర్చడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే 22ఏను రద్దు చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని



డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేద ప్రజలను వేధిస్తున్నారని ఆరోపిస్తూ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా క్షేత్రంలో నిలదీస్తామని హెచ్చరించారు.

**హామీలు అమలు చేయాలి...**

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని, సర్టిఫికెట్ల కోసం విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు లక్షల ఉద్యోగాలు సహా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలని,



పెంచుతామని హామీ ఇచ్చిన పెన్షన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గీత కార్మికులు, నేతన్నలు, యాదవులు, రజకులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రాజెక్టులను ఎండబెట్టి నీటిని ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. కృష్ణా బేసిన్‌లోని రైతులకు సాగునీరు అందడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే రిజర్వాయర్లను నింపి రైతులకు సాగునీరు అందిస్తామని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై పరిశీలన

- జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్



**తెలకపల్లి, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్ కుమార్ బుధవారం సందర్శించి విద్యా బోధన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. మండల కేంద్రంలో మరియు పరిధిలోని కార్వాంగ, గౌరారం, నడిగడ్డ గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను ఆయన సందర్శించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడి పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లతో పాటు బోధన-అభ్యసన ప్రక్రియ, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా ప్రమాణాలు, నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని తెలిపారు.

## బాల్య వివాహాలపై ఉక్కుపాదం

అధికారులు పోలీసులతో కలిసి ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు. వివాహం జరిగే అవకాశం ఉంటే వెంటనే అడ్డుకోవాలని, ఒకవేళ వివాహం జరిగితే నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరచాలని సూచించారు.

ఫిర్యాదుపై ఒకసారి చర్యలు తీసుకున్న తర్వాత కేసును వదిలేయకుండా, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఫిర్యాదు చేసిన బాలుడు లేదా బాలిక తిరిగి సంప్రదింపులకు రాకపోతే పోలీసుల సహకారంతో వారిని గుర్తించి ఫాలోఅప్ చేయాలని

గ్రామ స్థాయిలో బాల్య వివాహాల నివారణలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందిన వెంటనే వారు వ్యక్తిగతంగా ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించడంతో పాటు డీసీపీవో కార్యాలయం, పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

గతంలో నమోదైన బాల్య వివాహాలు, బాల కార్మికులు, బిక్షాటనకు సంబంధించిన పెండింగ్ కేసులను సమగ్రంగా పరిశీలించి, తీసుకున్న చర్యలు, ప్రస్తుత పరిస్థితి, పెండింగ్‌కు కారణాలతో కూడిన నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

బాల కార్మికులు, బిక్షాటనకు గురవుతున్న పిల్లలను రక్షించిన అనంతరం వారి విద్యాభ్యాసానికి చర్యలు తీసుకోవాలని, అవసరమైన పిల్లలను రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఫిర్యాదుల కోసం ఎదురుచూడకుండా అధికారులు ప్రోయాక్టివ్‌గా పనిచేసి బాలల హక్కులు, సంక్షేమాన్ని కాపాడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని, జెడ్పీసీఈఓ ఇంచార్జి వెంకట రెడ్డి, అదనపు ఎస్పీ ఎన్.బి రత్నం, డీడబ్ల్యూఓ జరీనా బేగం, డీఎంహెచ్ఓ డా. శ్రీనివాసులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### హామీలు ఎక్కడ..?

## బాకీ కార్డులతో బీఆర్ఎస్ నిరసన

- హామీలు నెరవేర్చే వరకు ప్రజల్లోకి వెళ్తాం: బీఆర్ఎస్ నాయకులు

**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేటలో 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు, పార్టీ నాయకులు గుజ్జపు మచ్చేందర్ సూచనతో మండల నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**వెల్దండ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని వెల్దండ మండల పార్టీ కార్యాలయంలో డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్,టౌన్ ప్రెసిడెంట్ బాదేపల్లి మల్లయ్య, కృష్ణ ముదిరాజ్, నాయకులు తిరుపతిరెడ్డి, పుల్లయ్య, రషీద్,హామీద్, శ్రీనివాసులు చరణ్ తదితరులు పాల్గొన్నారు.



**గోపాల్పేట్, సెప్టెంబర్ 2 (జనంసాక్షి):** దివంగత ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని గోపాల్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గగనం నరహరి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగన్నగౌడ్, శేఖర్, సుధాకర్‌రావు, గోవర్ధన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, పార్థసారథి, పుల్లయ్య, శంకర్, విష్ణు, మధుతో పాటు వైఎస్సార్ అభిమానులు, రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



**మిడ్జిల్, సెప్టెంబర్ 2(జనంసాక్షి):** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని మండల కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ఉర్కొండ, సెప్టెంబర్ 02, (జనం సాక్షి);** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఊరుకొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఊరుకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయూబ్ పాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్ , తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కోహెడ లో



నవాబుపేట లో



మహబూబ్ నగర్ అర్బన్‌లో



గండీడ్ లో



నంగునూర్ లో



మక్తల్ లో



చేర్యాల లో